పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ. పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
మెప్మా,
గుంటూరు.

వరకు
అన్ని జిల్లాల పథక సంచాలకులకు,
పథక అధికారి వి.యం.సి.

Lr.Roc.No.234/LH/C/2015, Dated: .02-2017.

విషయం:- మెప్మా- జీవనోపాధుల విభాగము — పట్టణ జీవనోపాధుల కేంద్రాల బలోపేతమునకై DRP సేవలను ఉపయోగించుట కొరకు — మార్గ దర్శకాలు జారిచేయుట గురించి.

*****

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నందు పని చేయుచున్న 32 NULM పట్టణాలలో 47 జీవనోపాధుల కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. వీటి ద్వారా ప్లంబింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్, కార్పెంటరీ మొదలగు సేవలను పట్టణాలలోని ప్రజలకు అందజేయడం జరుగుతుంది. కానీ ఈ పట్టణ జీవనోపాధి కేంద్రాలు కొన్ని పట్టణాలు మినహా మిగిలిన పట్టణాలు ఆశించిన విధంగా నడవడం లేదు, కొన్ని పట్టణాలలో రోజుకు 1 లేక 2 కాల్స్ మాత్రమే వస్తున్నాయి.

కనుక ఈ పట్టణ జీవనోపాధుల కేంద్రాలను బలోపేతం చేయుటకు ప్రాజెక్ట్ డైరెక్టర్లు, సంబంధిత రంగంలో నైపుణ్యం & అనుభవం వున్న DRP సేవలను ఉపయోగించుకొని CLC లో రోజుకు కనీసం 20 నుంచి 30 కాల్స్ వచ్చి బిజినెస్ బాగా జరిగే విధముగా బలోపేతం చేయవలెను.

DRP ల గుర్తింపు కార్యక్రమము:

- ప్రతి రెండు జీవనోపాధి కేంద్రాలకు ఒక DRP చొప్పున అందుబాటులో వున్న వాళ్ళలో చురుకైన మరియు కనీస వ్యాపార జ్ఞానము కల్గిన వారిని 1:3 చొప్పున ఎంపిక చేయవలెను. DRP ఎంపికను ప్రాజెక్ట్ డైరెక్టర్, పట్టణ సమాఖ్య సభ్యులు & జిల్లా ఇంచార్జి ఆఫీసర్ (మెప్మా హెడ్ ఆఫీస్) లు కలిసి పట్టణ సమాఖ్య అధ్వర్యంలో ఎంపిక చేయవలెను. ఈ విధంగా ఎంపిక చేసిన DRPలను రీజినల్/ రాష్టస్థాయి లో AMD/ SMMs తుది ఎంపిక చేస్తారు.
- ప్రతి సెంటర్ కు ఒక DEO ను ఉన్న వారిలోనుంచి లేదా కొత్త వారిని గాని ఎంపిక చేయవలెను.
- ఈ విధంగా ఎంపిక చేసిన DRP లకు CLC నిర్వహణా విధానంపై రాష్ట్ర స్థాయిలో 2 లేదా 3 రోజుల శిక్షణ ఇవ్వబడును.

జిల్లా వారిగా తీసుకోవలిసిన DRP ల వివరాలు.

| S.No | Name of the District | No. of CLCs | No. of DRPs |
|---|---|---|---|
| 1 | Srikakulam | 1 | 1 |
| 2 | Vijayanagaram | 1 | 1 |
| 3 | GVMC | 8 | 4 |
| 4 | West . Godavary | 3 | 2 |
| 5 | East.Godavary | 2 | 2 |
| 6 | Krishna | 2 | 1 |
| 7 | VMC | 3 | 4 |
| 8 | Guntur | 7 | 4 |
| 9 | Prakasam | 2 | 1 |
| 10 | Nellore | 1 | 1 |
| 11 | Kurnool | 3 | 2 |
| 12 | Kadapa | 2 | 1 |
| 13 | Chittoor | 3 | 2 |
| 14 | Ananthapur | 5 | 3 |
| | TOTAL | 43 | 29 |

## DRP ల అర్హతలు:

- జీవనోపాధులు/ ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ / పబ్లిక్ రిలేషన్స్/ బిజినెస్ మేనేజ్ మెంట్ ల లో కనీసం 5 నుండి ౭ సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి.
- ౨౫ సం. నుండి 40 సం. మధ్య వయస్సు కలిగి ఉండాలి.
- కనీసం Degree/PG ఉత్తీర్ణత పొంది ఉండాలి.
- శిక్షణలు ఇవ్వగలిగే నైపుణ్యం కలిగి ఉండాలి.
- కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
- సర్వీస్ సెక్టార్ లో అనుభవం ఉండాలి.

## DRP ల విధులు & బాధ్యతలు:

1. ప్రతి DRP తనకు కేటాయించిన పట్టణ జీవనోపాధి కేంద్రానికి ఒక బిజినెస్ ప్లాన్ తయారుచేసుకొని దాని ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ లను రిజిస్టర్ చేసుకోవడం, శిక్షణలు ఇవ్వడం, పబ్లిసిటీ కోసం, అవగాహనా సదస్సులు నిర్వహించటం, మార్కెటింగ్ మెలుకువలు తెలుసుకొని CLC లకు ఆర్డర్స్ తెప్పించడం మొదలగు కార్యక్రమాల ద్వారా కనీసం రోజుకు ౨౦ నుంచి 30 కాల్స్ ఒక CLC కి వచ్చేటట్లు చూడవలెను.
2. సర్వీస్ ప్రొవైడర్స్ తో క్రమముగా నెలకు 1 లేదా ౨ సమవేశాములు జరిపి, ఇందులో సేవలను అందజేయుటలో గల విషయాలను కూలంకుషంగా చర్చించి ఎప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉండాలి.

3. ఎప్పటికప్పుడు వచ్చే డిమాండ్ ను బట్టి సేవలను అందజేయుటకు అనువుగా అన్ని సెక్టార్ లకు సంబంధించిన సర్వీస్ ప్రొవైడర్స్ ను గుర్తించి CLC లో రిజిస్టర్ చేసుకోవలెను.
4. గవర్నమెంట్/ ప్రవేట్ ఆఫీస్ లు, కన్స్ట్రక్షన్ కంపెనీ లు, కంప్యూటర్ సంస్థలు, సొసైటిలు, కాలనీలు మొదలగు వాటితో సంబంధాలు ఏర్పరచుకొని CLC కి బిజినెస్ జరిగేలా చూసుకోవాలి.
5. ప్రతి CLC లో కార్పస్ సమకూర్చి, అన్ని CLC లు ముందు ముందు కార్పస్ ఫండ్ తో నడిపించుకోనేటట్లు సుస్థిర స్థాయికి తీసుకొని రావాలి.
6. సర్వీస్ ప్రొవైడర్స్ జాబితా, వినియోగదారులు/లబ్దిదారుల కాల్ డేటా ను విధిగా రిజిష్టర్ చేయవలెను.
7. సంబంధిత/అవసరమగు పుస్తకాలను క్రమం తప్పక నిర్వహించాలి.

DRP రిసోర్స్ ఫీజు చెల్లింపు వివరాలు:

1. DRP ని నెలలో 21 రోజులు మాత్రమే ఉపయోగించుకోవాలి. రోజుకు రూ.500/- చొప్పున రిసోర్స్ ఫీజు చెల్లించవలెను. మొదట 6 నెలలు ప్రాజెక్ట్ నుంచి రోజుకు రూ 500/- ఇవ్వబడును తరువాత 6 నెలలు ప్రాజెక్ట్ నుంచి 50% (250/-), CLC కార్పస్ నుంచి 50% (250/-) చొప్పున చెల్లించబడును. సంవత్సరం తర్వాత నుంచి పూర్తిగా DRP రిసోర్స్ ఫీజు CLC కార్పస్ నుంచి చెల్లించవలెను.
2. రోజు వారి వర్క్ డన్ రిపోర్ట్ ఆధారముగా మరియు CLC లలో అందజేయు సేవల సంఖ్య ఆధారంగా DRP కి రిసోర్స్ ఫీజు చెల్లించవలెను.

కావున ప్రతి జిల్లాలలో DRP ల గుర్తింపు కార్యక్రమము మార్చి 10 వ తేది లోపు చేయవలెను, వారికి రాష్ట్ర స్థాయిలో మర్చి 20 వ తేదిలోపు శిక్షణ ఇవ్వబడును కనుక DRP ల ఎంపిక కార్యక్రమము పూర్తి చేసి మార్చి 15వ తేది లోపు మెప్మా ఆఫీస్, గుంటూరు వారికి కి వివరాలు పంపవలెను.

ప్రాజెక్ట్ డైరెక్టర్లు అందరు పైన తెలిపిన విధంగా DRP ల సేవలను ఉపయోగించుకొని అన్ని పట్టణ జీవనోపాధి కేంద్రాలను బలోపేతం చేయుటలో ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

మిషన్ డైరెక్టర్
మెప్మా , గుంటూరు, 2/3/2017
ఆంధ్ర ప్రదేశ్.

ప్రతి పట్టణ సమాఖ్య వారికీ తగు చర్యలు నిమిత్తం..